నిషేధాజ్ఞలు పొడిగింపు

గర్మిళ, జనవరి 3: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేధాజ్ఞలు పొడిగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 1 నుంచి ఫిబ్రవరి 1 వరకు ఈ నిషేధాజ్ఞలు కొనసాగుతాయని పేర్కొన్నారు. డీజే, డ్రోన్ కెమెరాలపై కూడా నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని తెలిపారు. ఉల్లంఘిస్తే కేసులు తప్పవన్నారు

ట్రాక్టర్‌పై నుంచి పడి డ్రైవర్ మృతి

లక్షెట్టిపేట, జనవరి 3: లక్షెట్టిపేట మండలంలోని ఎల్లారంలో ట్రాక్టర్ పై నుంచి పడి వెల్గనూర్ గ్రామానికి చెందిన తీగల నరేశ్(34) బుధవారం మృతి చెందినట్లు ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..పొలంలో కేజ్‌వీల్స్‌తో దున్ని ట్రాక్టర్‌ను నరేశ్ రోడ్డుపైకి తీసుకువచ్చాడు. ఇంజిన్ ఆన్‌లో ఉండగానే ట్రాక్టర్ దిగుతుండగా ప్రమాదవశాత్తు పడడంతో కేజ్‌వీల్స్ తలకు తగిలి తీవ్రగాయమై మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య శ్యామల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

నెన్నెల, జనవరి 3: మండలంలోని కుశ్నపల్లికి చెందిన గంగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి (25) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. మద్యానికి బానిసై మూడు రోజుల క్రితం ఇంట్లో ఉన్న క్రిమిసంహారక మందును తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతడిని మంచిర్యాల దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్‌చార్జి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

దుప్పట్లు పంపిణీ

లక్షెట్టిపేట, జనవరి 3: మండలంలోని జెండా వెంకటాపూర్‌లో అమ్మ ప్రథమ చికిత్స కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం 200 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లక్షెట్టిపేట సీఐ కృష్ణ, ఎస్ఐ లక్ష్మణ్ హాజరై మాట్లాడుతూ ప్రథమ చికిత్స కేంద్రం నిర్వాహకుడు సంతపురి రాజు చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పెట్టెం నరేశ్, కూడెల్లి వరుణ్, కోన మహేశ్, షారుక్, సుధాకర్, విజయ్, సతీశ్ తదితరులున్నారు.

జన్నారంలో..

జన్నారం, జనవరి 3 : మండల కేంద్రంలోని పొనకల్‌లోని వృద్ధులు, నిరాశ్రయులకు జై జవాన్ జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు మంద రాజేశ్, జంగ రవి, జంగం సంతోష్, రాహుల్, జీవన్, స్వామి, శ్రీను తదితరులున్నారు.

సమస్త తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now
★త్రివేణి హాంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
GST 5% వర్తించును
హెల్పలైన్: 91827 77676, 91827 77679
91827 77671, 91827 77677

ఆదర్శనీయురాలు సావిత్రీ బాయి పూలే

- ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఉపనిషత్ ధ్వని
- ఘనంగా జయంతి వేడుకలు

మంచిర్యాల అర్బన్. జనవరి3: సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మంచిర్యాల ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఉపనిషత్‌ధ్వని సూచించారు. బుధవారం మంచిర్యాలలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సావిత్రీ బాయి పూలే అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొని మాట్లాడారు. సావిత్రీ బాయి పూలేను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం పలు రంగాల్లో సేవలందించిన మహిళలకు సావిత్రీ బాయి పూలే అవార్డులను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముఖేశ్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ భూమేశ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్తయ్య, బీసీ నాయకులు అత్తి సరోజ, జ్యోతి, రాధిక, కౌన్సిలర్లు మేరుగు మహేశ్వరి, బండి పద్మ, శ్రీనివాస్, బీసీ జాగృతి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, సుమలత, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల అర్బన్ : సావిత్రీబాయి పూలే అవార్డులు పొందిన మహిళలతో బీసీ సంఘం నాయకులు

చెన్నూర్‌లో..

చెన్నూర్, జనవరి 3: మహాత్మా జ్యోతిబాపూలే యువజన సంఘం ఆధ్వర్యంలో చెన్నూర్‌లో సావిత్రీ బాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సావిత్రీబాయి పూలే విగ్రహానికి పలువురు ప్రజా ప్రతినిధులు, పలు సంఘాల నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనా గిల్డా, వైస్ చైర్మన్ నవాజొద్దీన్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, కౌన్సిలర్లు తుమ్మ రమేశ్, జగన్నాథుల శ్రీను, మహాత్మా జ్యోతిబాపూలే యువజన సంఘం నాయకులు తాటికొండి సురేశ్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు చకినారపు రాజేశ్, తగరం అశోక్, చెన్నూరు రాజేశ్, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్‌గిల్డా, ఖాజాకమురొద్దీన్, షఫీ, మేడ సురేశ్‌రెడ్డి, కోమటిపల్లి రమేశ్, జడల మల్లేశ్, రవికుమార్, ఎనగందుల గోపి, జాడి సంపత్, చెన్న శ్రీకాంత్, ప్రశాంత్‌రెడ్డి, బొజ్జ శివ పాల్గొన్నారు.

బెల్లంపల్లి : చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, విద్యార్థులు

మందమర్రిలో..

మందమర్రి, జనవరి 3: చదువుల తల్లి సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం మందమర్రి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని నార్లాపూర్ బస్టాండ్ వద్ద ప్రజా కుల సంఘాల నాయకులు సావిత్రీబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని వివిధ పాఠశాలలు, కళాశాలల్లో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు, వీహెచ్‌పీఎస్ జాతీయ నాయకుడు పెద్దపల్లి సత్యనారాయణ, బీసీ సంఘం నాయకులు గాజుల ప్రతాప్, వెల్లి ప్రభాకర్, కోరె చిన్న గట్టయ్య, గోపతి శ్రీనివాస్, ఏనుగుల బీరయ్య, చేగొండ సత్యనారాయణ, కొలిపాక రమేశ్, శ్రీనివాస్, ఆదివాసీ సంఘం నాయకులు మేసినేని మనోహర్, కూన సత్యం, బైర్నేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలలో..

మంచిర్యాల అర్బన్, జనవరి 3 : పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో సావిత్రీబాయి పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సావిత్రీబాయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డీ సుమతి, వైస్ ప్రిన్సిపాల్ కే శివలీల, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ వీ స్వప్న, యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ ఎం జ్యోతి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

పట్టణంలోని చార్వాక చారిటబుల్ ట్రస్టు భవనంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రమోహన్ గౌడ్ ఉదారి ఆధ్వర్యంలో సావిత్రీ బాయి జయంతిని నిర్వహించారు. అనంతరం విద్యా, సామాజిక సేవలు అందిస్తున్న జిల్లాలోని వివిధ మండలాల నుంచి 20 మంది ప్రభుత్వ, ప్రైవేట్ టీచర్లను సావిత్రీబాయి పూలే అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు రాపోలు విష్ణువర్ధన్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గుణ, పట్టణ ఇన్‌చార్జి తిరుపతి, బీసీ నాయకులు గాజుల ముఖేశ్‌గౌడ్, పల్లె భూమేశ్, అత్తి సరోజ, బండ శాంకరి, రాజేశం, మోహన్ కృష్ణ, దుర్గా ప్రసాద్, శ్రీనివాస్, నాయకులు తదితరులున్నారు.

ఐఆర్‌సీ ఆధ్వర్యంలో ..

మంచిర్యాల ఏసీసీ, జనవరి 3 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ చైర్మన్ చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు వర్గాల స్త్రీల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప మహిళా సావిత్రీబాయి పూలే అని కొనియాడారు. అనంతరం నాయకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో నీయకులు ఎస్‌కే.సల్మాన్ (బీసీఎస్ఎఫ్), బచ్చలి ప్రవీణ్ (బీజేఎస్), పూరేళ్ల నితీశ్ (ఎస్ఎస్యూ), బచ్చలి అభిరాము (టీవీయూవీ)లు పాల్గొన్నారు.

చెన్నూర్ : విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

కోటపల్లిలో..

కోటపల్లి, జనవరి 3 : కోటపల్లిలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ హరిత ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బావనపల్లి ప్రాథమిక పాఠశాలలో జయంతిని నిర్వహించారు.

భీమారంలో..

భీమారం, జనవరి 3 : మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో నిర్వహించిన సావిత్రీబాయి జయంతి వేడుకల్లో తహసీల్దార్ బత్తుల విశ్వంబర్, సీనియర్ అసిస్టెంట్ రాజ్ మహమ్మద్, ఆర్ఐ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లిలో..

దండేపల్లి, జనవరి 3: భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే 193వ జయంతి వేడుకలను దండేపల్లి మండలంలోని వెల్గనూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులున్నారు.

బెల్లంపల్లిలో..

బెల్లంపల్లి, జనవరి 3: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించిన సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ టీ.ఎస్.ప్రవీణ్‌కుమార్, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. పట్టణ పురగిరి క్షత్రియ పెరిక సంఘం ఆధ్వర్యంలో శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా ఆదర్శ ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉపాధ్యాయురాళ్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెరిక సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఆకిరెడ్డి శంకర్, జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, నాయకులు తొంగల రాజేశం, తొంగల శ్రీనవాస్, బగ్గని శేషుకుమార్, కందుల రాజన్న, సాగర్‌వర్మ, రమేశ్, అచ్చ శివ, బియ్యాల గణేశ్, ముత్తె వెంకటేశ్, భార్గవ్, సందెల మల్లేశ్, చిరంజీవి పాల్గొన్నారు.

కాసిపేటలో.

కాసిపేట, జనవరి 3 : కాసిపేట మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక చైతన్య వేదిక అధ్యక్షుడు పల్లె మల్లయ్య, ప్రధాన కార్యదర్శి కొమ్ము బాపు, సలహాదారులు మద్దినేని చిన్న భీమయ్య ప్రిన్సిపాల్ సరిత పాల్గొన్నారు. ముత్యంపల్లి జిల్లా పరిషత్ పాఠశాల, కాసిపేట దిశ మోడల్ స్కూల్, నాయకపుగూడలో ప్రాథమిక పాఠశాల, గట్రావ్‌పల్లిలో నిర్వహించిన వేడుకల్లో ప్రజా సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి డీసీఎస్వోగా వాజిద్

అదనపు కలెక్టర్ మోతీలాల్ కలిసిన ఇన్‌చార్జి డీసీఎస్వో వాజిద్

మంచిర్యాల అర్బన్, జనవరి 3 : మంచిర్యాల జిల్లా పౌరసరఫరాల శాఖ ఇన్‌చార్జి అధికారి(డీసీఎస్వో)గా వాజిద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పూల మొక్కను అందజేశారు. మంచిర్యాల డీసీఎస్వోగా ఇంతకు ముందు పని చేసిన ప్రేం కుమార్ గతంలోనే పెద్దపల్లి జిల్లాకు బదిలీ కాగా ఇంత వరకు మంచిర్యాలకు ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వర్తించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏసీఎస్వోగా విధులు నిర్వహించిన వాజిద్ బదిలీపై మంచిర్యాల జిల్లాకు వచ్చారు. వాజిద్‌కు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలి

కాసిపేట, జనవరి 3 : ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని, ప్రమోషన్లు, పెండింగ్ బిల్లులు, జీపీఎఫ్ మంజూరు చేయాలని పీఆర్టీయూ టీఎస్ జిల్లా గౌరవాధ్యక్షురాలు బండ శాంకరి కోరారు. బుధవారం కాసిపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్‌ను మండల అధ్యక్షుడు అన్నం రమణారెడ్డి అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండ శాంకరి మాట్లాడుతూ సీపీఎస్ రద్దు, 317 ఉపాధ్యాయులకు నెటీవ్ జిల్లాలకు బదిలీలు, స్పౌజ్ బదిలీలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు అన్నం రమణారెడ్డి, రాష్ట్ర నాయకులు జ్యోతి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు స్వామి, లలిత, వేణు, సికిందర్, రాజన్న పాల్గొన్నారు.

జైపూర్‌లో..

జైపూర్, డిసెంబర్ 3: టీఎస్ పీఆర్టీయూ 2024 క్యాలెండర్‌ను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇన్నారెడ్డి మండల కేంద్రంలో జడ్పీ పాఠశాలలో ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్ర సర్కారుతో మాట్లాడి పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు, హెచ్ఎం ఆలీశ్ మాధుర్య పత్రికా సంపాదక వర్గ సభ్యులు రాస్పల్లి రవి, జిల్లా సంఘం బాధ్యుడు సత్తయ్య, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాంనారాయణ, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

ఊర చెరువుకు హద్దులు ఏర్పాటు చేస్తాం

సర్వే చేస్తున్న డీఈఈ, తహసీల్దార్

భీమారం, జనవరి 3 : ఆక్రమణలను తొలిగించి ఊర చెరువుకు హద్దులు ఏర్పాటు చేస్తామని, ఆక్రమణలో ఉన్న వారికి నోటిస్‌లు జారీ చేస్తామని ఇరిగేషన్ డీఈఈ శారద తెలిపారు. భీమారం మండల కేంద్రంలో ఊర చెరువుకు బుధవారం జాయింట్ సర్వేను నిర్వహించారు. చెరువు హద్దులు, శిఖం, ఎఫ్‌టీఎల్‌ను గుర్తించి వాటికి హద్దులు గుర్తించారు. 2020 సంవత్సరంలో అప్పటి రెవెన్యూ, ఇరిగేషన్ జాయింట్ సర్వే ప్రకారం మళ్లీ సర్వే నిర్వహిస్తున్నట్లు డీఈఈ శారద తెలిపారు. శిఖం భూమి కబ్జాకు గురైనట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విశ్వంబర్, ఆర్ఐ స్రవంతి, సర్వేయర్ నాగరాజు, ఇరిగేషన్ డీఈ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

యాగానికి ఏర్పాట్లు ప్రారంభం

లక్షెట్టిపేట, జనవరి 3: లక్షెట్టిపేట పట్టణంలోని మహానంద థియేటర్ ముందు ఫిబ్రవరిలో నిర్వహించే అతిరుద్ర మహాయాగం నిర్వహించేందుకు పట్టణ పురోహితులు కొత్తపల్లి భరద్వాజ్ శర్మ దంపతులు మంగళవారం భూమి పూజ చేశారు. ఫిబ్రవరి 26 నుంచి మార్చి 1 వరకు 200మంది వేద బ్రహ్మణులతో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నలుమాస కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రెసిడెంట్ చెట్ల రమేశ్, హరిమూర్తి, గడ్డం భాస్కర్, రమేశ్, శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

బెల్లంపల్లి, జనవరి 3: బెల్లంపల్లిలోని ఏఎంసీ గ్రౌండ్ ఆవరణలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను గురువారం ఉదయం 10 గంటలకు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ బిట్ల సుధాకర్ తెలిపారు. ముఖ్య అతిథిగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ హాజరై అందిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి లబ్ధిదారులందరూ హాజరు కావాలని సూచించారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

కన్నెపల్లి, జనవరి 3 : కన్నెపల్లి మండలంలోని మురీ మాత స్కూల్, మడవెల్లి పాఠశాలలో జాగృతి దివాస్ కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై నెన్నెల ఎస్ఐ నరేశ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ క్రైమ్స్, ఆన్‌లైన్‌లో జరిగే మోసాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు సూచించారు. సైబర్ మోసాలపై ఫిర్యాదు కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1930, వెబ్‌సైట్ కోసం వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

జన్నారం, జనవరి 3 : జన్నారం ఎంపీడీవో కార్యాలయం బుధవారం నిర్వహించాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా వేసినట్లు ఎంపీపీ మాదాడి సరోజన, ఎంపీడీవో అరుణారాణి తెలిపారు. మధ్యాహ్నం 12:30 గంటల వరకు సభ్యులు హాజరుకానందున వాయిదావేసినట్లు తెలిపారు.

ఆర్థిక సాయం

సీసీసీ నస్పూర్, జనవరి 3: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన బాల్యమిత్రుడు డప్పు సమ్మయ్యకు సీసీసీ సింగరేణి పాఠశాల స్నేహితులు ఆర్థిక సాయం అందజేశారు. చెన్నూర్ మండలం కొల్లూరుకు చెందిన శ్రీరాముల(డప్పు) సమ్మయ్య సీసీసీలో నివాసముంటున్నాడు. ఇటీవల హాజీపూర్ మండలంలో రోడ్డు ప్రమాదంలో ఆయన మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సీసీసీ సింగరేణి పాఠశాల 1998-99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.75వేలు విరాళాలు సేకరించి చెక్కు రూపంలో బుధవారం కొల్లూరుకు వెళ్లి ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు సీహెచ్ శంకర్, గోసిక మనోజ్‌కుమార్, గంగయ్య, పాదం రవి, అశోక్, మధూకర్, విజయ్, గుండ అశోక్, మంగ, మంజుల, శారద, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ భవన్‌కు తరలిన బీఆర్ఎస్ నాయకులు

సమావేశానికి హాజరైన భూక్యా జాన్సన్‌నాయక్, బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్, నాయకులు

జన్నారం, జనవరి 3 : హైదరాబాద్‌లోని తెలంగాణ భవనంలో నిర్వహించిన ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ స్థాయి సమావేశానికి ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రాజా రాంరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నాసాని రాజన్న, వైస్ ఎంపీపీ సుతారి వినయ్, సర్పంచ్ జాడి గంగాధర్ హాజరయ్యారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలందరూ సమన్వయంలో ముందుకు వెళ్లి ప్రజలకు బీఆర్ఎస్ చేసిన సేవలను వివరించి ఎంపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

లక్షెట్టిపేట, జనవరి 3: ప్రతి క్రీడల్లో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరూ స్నేహపూర్వకంగా క్రీడల్లో పాల్గొనాలని లక్షెట్టిపేట సీఐ కృష్ణ క్రీడాకారులను సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నాన్ వెస్ట్ కన్సల్టెంట్ నిర్వాహకుడు ఎన్ఆర్ఐ మహంకాళి హితేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నీని ఎస్ఐ లక్ష్మణ్‌తో కలిసి సీఐ ప్రారంభించారు. సుమారు 32 జట్లు పాల్గొననున్నట్లు మొదటి బహుమతి 50వేలు, రెండవ బహుమతి 25వేల రూపాయలు ప్రోత్సాహం అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హితేశ్ తల్లితండ్రులు రాజేశం, రమాదేవి, వార్డు కౌన్సిలర్లు చింత సువర్ణ అశోక్, సురేశ్ నాయక్, కో ఆప్షన్ సభ్యుడు షాహీద్ ఆలీ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కేతిరెడ్డి జగన్‌మోహన్ రెడ్డి, అర్గనైజర్ చింత అభినయ్, రాందేని చిన్నవెంకటేశ్, దండి అనిల్, కుమార్, బాలు, స్మీత్ తదితరులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ లక్ష్మణ్

అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ రాహుల్

లక్షెట్టిపేట, జనవరి 3: రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ప్రజా పాలనలో తమ దరఖాస్తులివ్వాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ సూచించారు. మండలంలోని ఎల్లారంలో దరఖాస్తుల స్వీకరణను మంగళవారం అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తులో తప్పులు లేకుండా నింపే విధంగా సిబ్బంది చూడాలన్నారు. ప్రజల సౌకర్యార్థం తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ నెల 6 వరకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తహసీల్దార్ రాఘవేంద్ర రావు, ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి, ఎంపీవో ప్రసాద్, సర్పంచ్ పింగిళి శ్రీలత రమేశ్, ఎంపీటీసీ రాణి, పంచాయతీ సెక్రటరీ సుజాత తదితరులున్నారు.

రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్‌లను జతపర్చాలి

హాజీపూర్, జనవరి 3 : అభయహస్తం గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు ఫారానికి ఆధార్‌కార్డు, రేషన్ కార్డుల జిరాక్స్‌ను మాత్రమే జతపర్చాలని ఎంపీడీవో అబ్దుల్ హై తెలిపారు. టీకన్నపల్లెలో దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు.

జన్నారం మండలంలో..

జన్నారం, జనవరి 3 : మండలంలోని లింగయ్యపల్లె, కొత్తపేటలో ఎంపీడీవో అరుణారాణి, తహసీల్దార్ వేణుగోపాల్ ఎంపీవో రమేశ్, మోహన్, అక్రముల్లా, సర్పంచ్‌లు దరఖాస్తులు స్వీకరించారు.

ప్రజాపాలనలో సౌకర్యాలు నిల్

మండలంలోని లింగయ్యపల్లెలో ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు కోసం టెంట్ వేయకుండా చెట్లకిందనే గ్రామ సభ నిర్వహించడంపై గ్రామస్తులు మండిపడ్డారు.

బెల్లంపల్లిలో..

బెల్లంపల్లి, జనవరి 3: మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. 30వ వార్డులో మున్సిపల్ కమిషనర్ భుజంగరావు దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గెల్లి జయరాం యాదవ్, మారెల్లి శ్రీనివాస్, కేశవేణి శ్రీనివాస్, కందుల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్‌లో..

చెన్నూర్, జనవరి 3: చెన్నూర్‌లో 18 వార్డుల్లో దరఖాస్తులను స్వీకరించారు. మున్సిపల్ కమిషనర్ గంగాధర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

కోటపల్లిలో..

కోటపల్లి, జనవరి 3 : మండలంలో సర్వాయిపేట, ఎసన్వాయి, లక్ష్మీపూర్, వెలమపల్లి దరఖాస్తుల స్వీకరణ కార్యక్ర